

manisakshitelugudaily@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

సంపుటి: 03 , సంచిక : 24, శుక్రవారం 09 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/ , సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

పండగ వేళ గుడ్‌న్యూస్.. యూపీఐ ఛార్జీలు జనవరికి వాయిదా?



యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే భారీ విలువ గల లావాదేవీలపై ప్రతిపాదించిన రుసుము అమలును కొన్ని నెలల పాటు వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో ప్రారంభం కానున్న పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం రుసుమును అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రతిపాదించింది. అయితే, ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నిర్ణయం వల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరకడమే కాకుండా, పండగ సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుందని అంచనా.అరేళ్లకు పైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగదారులకు

రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై ఛార్జీల అమలు వాయిదా పడే అవకాశం

పండగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకునే యోచన

వినియోగదారులకు భారం ఉండదు, ఇది కేవలం మర్చంట్ ఛార్జీ అంటున్న కేంద్రం

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!



తన ఫొటోను మార్ఫ్ చేశారంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌పై సజ్జనార్ అసంతృప్తి


సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటో ఏఐ సృష్టించిన ఫేక్ అని స్పష్టీకరణ

ఈ విషయాన్ని గమనించాలంటూ నటుడు ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేసిన వైనం

నిజనిజాలు తెలుసుకోకుండా కంటెంట్‌ను ఫార్వర్డ్ చేయవద్దని నెటిజన్లకు విజ్ఞప్తి

జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను

జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు.. 14 మందిపై కేసు నమోదు



వనపర్తి జిల్లాలో 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు

జూరాల కాలువకు బలవంతంగా నీళ్లు విడుదల చేయడమే ఇందుకు కారణం

పంటలు ఎండిపోతున్నా అధికారులు స్పందించకపోవడంతో గేట్లు ఎత్తిన రైతులు

తెలంగాణలో మండుతున్న ఎండలు.. పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత



తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత

ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం

తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

రైతులకు బేడీలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు.

"కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన

జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు

ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు

ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు

రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



ఈసీపై ఇండియా కూటమి పోరు.. 'ముందు లంచ్.. తర్వాత నిరసన' ఫార్ములా!

ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు!

ఇంటర్నెట్ డెస్క్: ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు! 'ముందు లంచ్.. తర్వాత నిరసన!' అన్నట్టు సాగుతోంది వారి తీరు. బుధవారం సాగర్ రత్నలో భోంచేసి ఆందోళనకు బయలుదేరిన విపక్ష

బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి.. యువతులకు వల వేస్తూ బుక్కయ్యాడు..!



బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి.. యువతులకు వల వేస్తూ బుక్కయ్యాడు..!

బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి కలకలం సృష్టించాడు. ఫ్లయింగ్ ఆఫీసర్ డ్రెస్‌లో బేగంపేట్ పరేడ్ గ్రౌండ్‌లోకి ప్రవేశించిన నిందితుడు.. అక్కడ ఫొటోలు దిగుతూ సంచరించాడు. అనుమానాస్పదంగా వ్యవహరించడంతో మిలిటరీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

జూరాల నీళ్లు వదిలిన రైతులపై కేసులు.. 14 మందిపై కేసు నమోదు

వనపర్తి జిల్లాలో 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు జూరాల కాలువకు బలవంతంగా నీళ్లు విడుదల చేయడమే ఇందుకు కారణంపంటలు ఎండిపోతున్నా అధికారులు స్పందించకపోవడంతో గేట్లు ఎత్తిన రైతులు ఇరిగేషన్ డీఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడి నీటి కోసం ధర్నా చేసిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా కేసులుసాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్న ఆవేదనతో, జూరాల ప్రాజెక్టు కాలువకు బలవంతంగా నీటిని విడుదల చేసిన 14 మంది రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వనపర్తి జిల్లా అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సాగునీటి పారుదల శాఖ డివ్యూటీ ఇంజినీర్ (డీఈ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అమరచింత ఎస్సై స్వాతి గురువారం వెల్లడించారు. సాగునీరు విడుదల చేయకపోవడంతో తమ పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నాయని రైతులు గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు విన్నవించినా స్పందన లేకపోవడంతో, గత నెల సెప్టెంబర్ 19వ తేదీ సాయంత్రం వారే నేరుగా జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తి కాలువ ద్వారా తమ పొలాలకు నీటిని విడుదల చేసుకున్నారు. సెప్టెంబర్ 19, 20 తేదీల్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలపై ఇరిగేషన్ డీఈ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.
ఇదే వ్యవహారంలో మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. జూరాల ప్రాజెక్టు నుంచి తక్షణమే సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 21వ తేదీన జమ్మిచేడు వద్ద ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!

జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం.
ఇటీవల 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'సౌత్ డిజిటల్ మీడియా' అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.
వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. "మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి" అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

తెలంగాణలో మండుతున్న ఎండలు.. పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.
గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు.
రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పండగ వేళ గుడ్‌న్యూస్.. యూపీఐ ఛార్జీలు జనవరికి వాయిదా?

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే భారీ విలువ గల లావాదేవీలపై ప్రతిపాదించిన రుసుము అమలును కొన్ని నెలల పాటు వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో ప్రారంభం కానున్న పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం రుసుమును అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రతిపాదించింది. అయితే, ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నిర్ణయం వల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరకడమే కాకుండా, పండగ సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుందని అంచనా.ఆరేళ్లకు పైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగదారులకు ప్రత్యక్షంగా వర్తించదు. ఇది వ్యాపారుల వైపు నుంచి చెల్లించాల్సిన ఇంటర్‌ఛేంజ్ రుసుము. ప్రస్తుతం దేశంలో 50 కోట్లకు పైగా యూపీఐ వినియోగదారులు ఉన్నారు. ఆగస్టు 2026 నెలలోనే యూపీఐ ద్వారారూ. 29.82 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయంటే దీని ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు.వాయిదా ఎందుకు?అక్టోబర్ 15 నుంచి ఛార్జీల అమలు మొదలుపెడితే, అది దసరా, దీపావళి వంటి పండగల సమయంలో వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కీలక సమయంలో రిటైల్ చెల్లింపులకు అంతరాయం కలగకుండా చూడాలనేది ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో, ఈ అదనపు గడువులో పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరుచుకోవడానికి, ఛార్జీల భారాన్ని వినియోగదారులపై పడకుండా ఎలా సర్దుబాటు చేయాలో ప్రణాళిక రచించుకోవడానికి సమయం లభిస్తుంది.

రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరికపంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు.
"కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు.
"ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి...

జగిత్యాల/ గొల్లపల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 9: జిల్లాలోని

గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ పరిధిలో కొంతమంది వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ ఎం. కృష్ణసాగర్ రెడ్డి. తన సిబ్బందితో కలిసి లక్ష్మీపూర్ గ్రామానికి వెళ్లి తనిఖీ నిర్వహించారు.
తనిఖీ సమయంలో అక్కడ సుమారు 8 మంది వ్యక్తులు మరికొంతమంది కలిసి కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించిన కొందరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయినట్లు గుర్తించబడింది. సంఘటనా స్థలంలో 1 కోడి, 4 ద్విచక్ర వాహనాలు, 5 సెల్‌ఫోన్లు రూ.2,000/- నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ, గొల్లపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎవరైనా కోడి పందాలు, పేకాట లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వెంటనే గొల్లపల్లి పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగాఉంచుతామని తెలిపారు.



ఈసీపై ఇండియా కూటమి పోరు.. 'ముందు లంచ్.. తర్వాత నిరసన' ఫార్ములా!

ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు!ఇంటర్నెట్ డెస్క్: ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌పై ఇండియా కూటమి పోరు కొనసాగుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు చేపట్టిన ఆందోళన మూడో రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కొత్త ఫార్ములాను ఫాలో అవుతున్నారు కూటమి నేతలు! 'ముందు లంచ్.. తర్వాత నిరసన!' అన్నట్టు సాగుతోంది వారి తీరు. బుధవారం సాగర్ రత్నలో భోంచేసి ఆందోళనకు బయలుదేరిన విపక్ష నేతల కోసం.. గురువారం మోయెట్స్ రెస్టారెంట్‌లో భోజనం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి రాజ్‌ఘాట్‌కు వెళ్లి నిరసన కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఎంపీలను తీసుకెళ్లేందుకు హోటల్ బయట బస్సులు కూడా సిద్ధం చేశారు. మొత్తంగా ఈసీపై పోరాటం నేపథ్యంలో రెస్టారెంట్లు, నిరసన ప్రదేశాలు మారినా.. లంచ్ తర్వాతే ఆందోళన అనే ఫార్ములా మాత్రం యథాతథంగా కొనసాగుతోంది.
కాగా.. బుధవారంనాడు జంతర్‌మంతర్ వద్దకు వెళ్లి నిరసన చేపట్టేందుకు యత్నించిన విపక్ష నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ హైడ్రామాలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో షాంగ్రిలా హోటల్ వద్ద.. ప్రియాంక గాంధీ రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకుని రోడ్డుపై పడుకుని నిరసన తెలపగా.. రాహుల్ పోలీసుల వాహనంలోకి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో ప్రియాంకతో పాటు రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు.
మరోవైపు రేపు(ఈ నెల 9న) రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఇండియా కూటమి నేతలు భేటీ కానున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల సంఘంపై ఫిర్యాదు చేసేందుకు 15 మంది ఎంపీలతో భేటీ కోరగా.. 10 మంది సభ్యుల ప్రతినిధి బృందానికి రాష్ట్రపతి భవన్ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ఖర్గే, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ వంటి ప్రముఖ నేతలు ఈ బృందంలో పాల్గొనే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. ఇండియా కూటమి నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు పోలీసులు. జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద అదనపు బలగాలను మోహరించారు.

రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు..

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 09:

జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహశీల్దార్ కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో రీ-సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనులను మరింత వేగవంతంగా, నిబంధనల ప్రకారం, ఖచ్చితత్వంతో పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సహకరిస్తున్నారని, ఇదే విధంగా అధికారులు, సిబ్బందికి సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ వసంతరావ్, జిపిఓ శివకుమార్, చైన్ మెన్ రమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి.. యువతులకు వల వేస్తూ బుక్కయ్యాడు..!

బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి కలకలం సృష్టించాడు. ఫ్లయింగ్ ఆఫీసర్ డ్రెస్‌లో బేగంపేట్ పరేడ్ గ్రౌండ్‌లోకి ప్రవేశించిన నిందితుడు.. అక్కడ ఫొటోలు దిగుతూ సంచరించాడు. అనుమానాస్పదంగా వ్యవహరించడంతో మిలిటరీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
హైదరాబాద్: బేగంపేట్‌లో నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారి కలకలం సృష్టించాడు. ఫ్లయింగ్ ఆఫీసర్ డ్రెస్‌లో బేగంపేట్ పరేడ్ గ్రౌండ్‌లోకి ప్రవేశించిన నిందితుడు.. అక్కడ ఫొటోలు దిగుతూ సంచరించాడు. అనుమానాస్పదంగా వ్యవహరించడంతో మిలిటరీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల అనంతరం అతడిని నకిలీ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా తేల్చారు. నిందితుడిని బిహార్‌కు చెందిన నితీశ్ కుమార్ పాల్‌గా గుర్తించారు. అతను ప్రస్తుతం నేరెడ్‌మెట్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు.అయితే, తాను ఎయిర్‌ఫోర్స్ అధికారినంటూ నితీశ్ కుమార్ యువతులకు వల వేస్తున్నట్లు విచారణలో అధికారులు గుర్తించారు. నిందితుడి ఫోన్‌ను తీసుకుని పరిశీలించగా.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎయిర్‌ఫోర్స్ అధికారి పేరుతో యువతులకు పరిచయం అవుతున్నట్లు నిర్ధారించారు. వారిని వలలో వేసుకునేందుకే తాజాగా ఫొటోలు దిగేందుకు పరేడ్ గ్రౌండ్‌కు వచ్చినట్లు అనుమానిస్తున్నారు. విచారణ అనంతరం నిందితుడిని మిలిటరీ అధికారులు బేగంపేట్ పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతడు ఎప్పటి నుంచి నకిలీ అధికారి అవతారంలో కొనసాగుతున్నాడు? ఎవరెవరిని మోసం చేశాడు? అనే కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

కాజిపేట్(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 9



హనుమకొండ జిల్లాలో ఈ నెల 10వ తేదీ నుంచి 21 వరకు జరగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు.

?బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో వారు ఏర్పాట్లపై సమీక్షించారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... అధికారులు ముందస్తు ప్రణాళికతో, బాధ్యతయుతంగా వ్యవహరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ... వేయి స్తంభాల గుడిలో ఎంగిలి పూల బతుకమ్మ, పద్మాక్షమ్మ ఆలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవ ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, పటిష్టమైన ట్రాఫిక్ నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

?ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, బడా వరంగల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, భద్రకాళి ఆలయ ప్రధానార్చకులు శేషు, వేయి స్తంభాల గుడి ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, శంకర్ శర్మతో పాటు పలువురు అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

నాడు హామీ నేడు అమలు మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ చొరవతో దర్గాలో చురుకుగా కొనసాగుతున్న సిసి రోడ్డు పనులు

దర్గా పరిసరాల్లో ముమ్మరంగా సాగుతున్న రహదారి నిర్మాణాలు....

కాజిపేట్(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 9:

.


చారిత్రక కాజీపేట దర్గా పరిధిలో స్థానిక ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది. డివిజన్ ఇంచార్జ్ చందు మాజీ డివిజన్ ఇంచార్జ్ సింగారపు రవి ప్రసాద్ మాజీ కార్పొరేటర్ అబూబక్కర్ చొరవ నిరంతర కృషితో దర్గా పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు అత్యంత చురుకుగా ముమ్మరంగా సాగుతున్నాయి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ స్థానికనేతలు ప్రత్యేక నిధులను మంజూరు చేయించడమే కాకుండా పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు



కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.....

వరంగల్ జిల్లా (మణి సాక్షి) న్యూస్ క్రైమ్ న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 09:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు, గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ, వారి కదలికలు కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించిన ఎస్పీ, రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షునిగా కొమి రెడ్డి లింగారెడ్డి....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షునిగా కొమి రెడ్డి లింగారెడ్డి నీ నియమిస్తూ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ఉత్తర్వులు జారీ పత్రం అందజేత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున క ర్గే రాహుల్ గాంధీ టీ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను పాటించి పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు



సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో దసరా,దీపావళి సరసమైన ధరలతో షాపింగ్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం...

హైదరాబాద్ /బాచుపల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09:



బాచుపల్లి సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ శుభారంభం 2026 అక్టోబర్ 8వ తేదీన బాచుపల్లి, మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ 40వ స్టోర్ కు శుభారంభం చేసింది. ఈ నూతన స్టోర్‌లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్‌లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరెలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచడం విశేషం. ప్రముఖ నటీమణి కుమారి వైష్ణవి చైతన్యలి జ్యోతిని వెలిగించి,రిబ్బన్ కత్తిరించడం ద్వారా ఈ సరికొత్త స్టోర్ శుభారంభానికి శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున షాపింగ్‌ప్రియులు విచ్చేసి, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి చైతన్యమాట్లాడుతూ. బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తన చేతులమీదుగా శుభారంభం చేసుకోవడం ఆనందకర విషయం అన్నారు. ముఖ్యంగా దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్‌లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ సరికొత్త స్టోర్స్ శుభారంభం సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యాజమాన్యం విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంత షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.పొట్టి వెంకటేశ్వర్లు, ఛైర్‌పర్సన్ ఁ హోల్-టైం డైరెక్టర్"విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా,మరెంతో గర్వకారణంగా ఉంది.ఈ ప్రాంతంలో షాపింగ్‌ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం,వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను మేము అందజేయడం సంతోషదాయకం"అన్నారు.శీర్ణ రాజమౌళి,మేనేజింగ్ డైరెక్టర్"దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు,కుటుంబసభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా,అత్యంత సౌకర్యంతో అందజేయడమే మా లక్ష్యం"అన్నారు.శ్రీ తిరువీధుల ప్రసాదరావు, హోల్-టైం డైరెక్టర్ "మీకు సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు కావాలన్నా, పండగ చీరెలు కావాలన్నా, క్యాజువల్ వేర్ కావాలన్నా, కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు మా సరికొత్త స్టోర్‌లో ఉన్నాయి"అన్నారు.

పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహాది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ అందిస్తున్న ప్రత్యేక కలెక్షన్లు మహిళల కోసం అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లికుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలుపురుషుల కోసం అద్భుతమైన డిజైనర్ కుర్తాలు,సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన క్యాజువల్ స్టైల్స్ చిన్నారుల కోసం ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్‌సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారు బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డు, అమీన్‌పూర్ లో సరికొత్తగా ప్రారంభించిన 40వ స్టోర్‌కు విచ్చేసి.దసరా,దీపావళి పర్వదినాల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని పొందవలసిందిగా, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవలసిందిగా.బాచుపల్లి, మియాపూర్,అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన షాపింగ్‌ప్రియులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.




ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలను పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగ్

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09:

మెట్ పల్లి పట్టణంలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో కోరుట్లనియోజకవర్గానికి సంబందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదల అయిన 165 మంది లబ్ధిదారులకు గాను 59 లక్షల 87,500 రూపాయల విలువ గల చెక్కలను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,వీరితో పాటుమెట్ పల్లి, కోరుట్ల మున్సిపల్ చేర్మెన్ లు, వైస్ చేర్మెన్ లు కౌన్సిలర్ లు. వివిధ మండలలా, పట్టణాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పోలాస శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో దుర్గ శరన్నవరాత్రోత్సవాలుఅమ్మవారి దర్శించుకుని పునీతులు కండీలి

లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప.....

జగిత్యాల,(మణి సాక్షి(న్యూస్ అక్టోబర్ 09:

దసరా నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా భక్తులు దుర్గ దేవిని దర్శించుకుని పునీతులు కండీ అని పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సూచించారు. జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత దేవాలయంలో శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూపమ్మ - సత్తయ్య తెలిపారు.శ్రీమాన్ శ్రీ నంభి వేణుగోపాలాచార్య కౌశిక మంగళాశాసనములతో, బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ణు శర్మ గా ఆశీస్సులతో ఈనెల 11 ఆదివారం నుండి ఈనెల 20 మంగళవారం వరకు 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితాదేవి శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించబడుతాయని ఆమె పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రతినిత్యం కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణము, మణిద్వీప వర్ణన పారాయణం జరుగుతుందని, ఉ 9-30 , సా 5-30 ని॥లకు పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని స్వరూప తెలిపారు. ప్రతిరోజు 12:15 ని॥లకు నక్షత్ర హారతి, అన్న ప్రసాదం కలదని ఆమె అన్నారు. ఈనెల 11ఆదివారం బాలా త్రిపుర సుందరీ అలంకరణ, గౌరిపూజ, దీక్షా మాలాధారణ కార్యక్రమం ఘనంగా ఉంటుందని

12న గాయత్రీదేవి అలంకరణ, రుద్రాభిషేకం, బిల్వార్చన ఉంటుందన్నారు.

13న అన్నపూర్ణాదేవి అలంకరణ, హరిద్రా గణపతి పూజ, చామంతి కార్చన

ఈనెల 14మహాచండీ దేవి, శాకంబరి అలంకరణ,

15లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణ, చండీ హవనం, బోనాల పండుగ-దీపోత్సవం

ఈనెల 16 సరస్వతీదేవి అలంకరణ, సామూహిక సరస్వతి పూజ, సామూహిక కుంకుమార్చన ఉంటుందన్నారు.

17న మహాలక్ష్మీ దేవి అలంకరణ, జీవనలక్ష్మి, బతుకమ్మ

18న దుర్గాదేవి అలంకరణ, సామూహిక కుమారి పూజ, వసంతోత్సవము కార్యక్రమం ఉంటుందన్నారు.

19న మహిషాసుర మర్దిని దేవి అలంకరణ, సామూహిక సువాసిని పూజ,

20న రాజరాజేశ్వరి దేవి అలంకరణ, అపరాజిత శమీపూజ, దీక్ష విరమణ ఉంటుందని వివరించారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని స్వరూప కోరారు





రైతులకు అండగా నిలవాలి.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

పీఏసీఎస్ నూతన పాలకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచన....

జగిత్యాల /మేడిపల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 9:

రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మేడిపల్లి మండలం పోరుమళ్ళ, వల్లంపల్లి, మేడిపల్లి, భీమారం పీఏసీఎస్ నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు,పాలకవర్గ సభ్యుల అభినందన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు రైతులకు సేవ చేయాలనే సంకల్పం ఉన్నవారికి బాధ్యతలు అప్పగించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.నూతన పాలకవర్గం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. పీఏసీఎస్ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాల ద్వారా అండగా నిలవాలని సూచించారు.రైతును రాజుగా చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆది శ్రీనివాస్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్, రైతుల పంటలకు మద్దతు ధర కల్పించే విధానాలకు బలమైన పునాది పడిందన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రైతుల పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసే విధానం అప్పట్లో ప్రారంభమైందని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ?2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసిందని, లక్షలాది రైతు కుటుంబాలకు దీని ద్వారా ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ?500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులకు భరోసా కల్పించిందన్నారు.రైతులు పంటల విషయంలో మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాణిజ్య పంటల సాగు వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. పశు సంపదను పెంపొందించుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని మరింత పెంచుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు.వర్షాభావం, వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులను అప్రమత్తం చేసేందుకు రైతు సదస్సులు నిర్వహించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆరుతడి పంటలు, శనగ, అలసంద వంటి పంటల సాగుపై రైతులకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు.ఎస్సారెస్పీ కాలువల పరిధిలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా అవసరమైన నీటిని అందించేందుకు అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ రైతులకు సాగునీటి కోసం అవసరమైన విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనివార్య కారణాలతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో కోల్పోయిన సమయాన్ని కూడా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వరద కాలువ నిర్మాణం వల్ల నేడు ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని ఆది శ్రీనివాస్ అన్నారు. దూరదృష్టితో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. మిడ్‌మానేరు, ఎస్సారెస్పీ, వరద కాలువల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీటి వనరులు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. అవసరమైన చోట బ్రిడ్జిలు, రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటల నిల్వ కోసం అవసరమైన చోట గోదాముల నిర్మాణానికి కూడా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులకు సంబంధించిన సమస్యలను పీఏసీఎస్ పాలకవర్గం తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా వ్యవసాయంతో పాటు పశు పోషణను అభివృద్ధి చేసుకోవాలని ఆది శ్రీనివాస్ సూచించారు. పశుసంపదను పెంపొందించుకోవడం, వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు.రైతులు, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్న ఆయన.. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ పాలకవర్గాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్,వల్లంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, మేడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ఎడ్మల రాజేందర్ రెడ్డి, వల్లంపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం సింగిల్ విండో అధ్యక్షులు ఉరుమడ్ల లక్ష్మణ్, మేడిపల్లి మండల అధ్యక్షులు బద్దం రాజేందర్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నీరటి మల్లేశం సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు...

ఎర్రవల్లిలో ఆ 45 ఎకరాలు ఎక్కడ?

మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

హైదరాబాద్:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09

:తెలంగాణ రాజకీ యాలు మరోసారి ఎర్రవల్లి ఫామ్‌హౌస్ చుట్టూ తీవ్ర ఉత్కం ఠగా మారాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం రకరకాల కోణాల్లో విచారణ వేగవంతం చేస్తోంది. తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి, ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకొని కీలక రాజకీయ పరిణామాలకు తెరలేపింది. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నెంబరు 325 కు సంబంధించి బయటపడని 45 ఎకరాల మిస్సింగ్ భూమి ఉద్దంతం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ మారింది. ఈ వివాహంలో కేసీఆర్ కు కుటుంబ సభ్యుల కు రెవిన్యూ అధికా రులు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధ మైనట్లు సమాచారం. ప్రస్తుతం రెవెన్యూ, సర్వే అధికారులు నిర్వహిస్తున్న పరిశీలన కేవలం ఫామ్‌హౌస్ బయటి సరిహద్దులకే పరిమి తమైంది. అయితే, ప్రధాన ఆరోపణలన్నీ ఫామ్‌హౌస్ కాంపౌండ్ గోడల లోపల ఉన్న విస్తీర్ణం పైనే ఉన్నాయి. కాంపౌండ్ లోపల సర్వే నంబర్ల ప్రకారంగా... ప్రభుత్వ అసైన్డ్ భూములు, నాలాలు, వాగులు, నీటి వనరు లను కలిపేసుకుని కాంపౌండ్ నిర్మించా రనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. ఇప్పుడు ఆ ఆరోపణల్లో నిజా నిజాలు తేల్చాలంటే అధికారుల బృందం కాంపౌండ్ లోపలికి వెళ్లి భౌతిక సర్వే



నిర్వహించడం అనివార్యంగా మారింది.

లీగల్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ప్రాపర్టీ లేదా కాంపౌండ్ లోపల అధికారికంగా సర్వే చేపట్టాలంటే భూయాజమానికి ముందస్తుగా చట్టబద్ధమైన లీగల్ నోటీసు ఇవ్వడం తప్పనిసరి. ఒకవేళ రెవెన్యూ యం(త్రాం గం నోటీసులు సిద్ధం చేసి కేసీఆర్‌కు అందిస్తే, ఆ తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయనేది రాష్ట్ర రాజకీయాల్లో అతిపెద్ద సస్పెన్స్‌గా మారింది. కేసీఆర్ ఆ నోటీసు లను స్వీకరించి, అధికారులకు ఫామ్‌హౌస్ గేట్లు తెరిచి లోపల సర్వేకి సహకరిస్తారా? లేక దీని వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న కోణంలో న్యాయ పోరాటానికి దిగు తారా? అనేది ఆసక్తి కరంగా మారింది. నోటీసులు అందగానే బీఆర్ఎస్ వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడే అవకాశం ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అంచనా.

నిర్ణీత గడువులోగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09:

ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, చేపట్టాల్సిన తదుపరి పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా కార్యాచరణ రూపొందించుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. పాఠశాల భవన నిర్మాణంతో పాటు తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన ఇతర



సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా, అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.



అనంతరం పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు, నిర్మాణ పనుల పురోగతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీఓ, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం....

జగిత్యాల/ధర్మపురి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 09:

నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా పాలన జీవితం పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ నేడు కార్యకర్తలు చేసిన రక్తదానం వల్ల అనారోగ్యంతో ఉన్న రోగులకు కొంత ఊరటనిచ్చి వారి కుటుంబాలలో వెలుగు నింపుతున్నారని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన నరేంద్ర మోదీ జన్మదినాని పురస్కరించుకుని ధర్మపురి నియోజకవర్గంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం ముందుకు దూసుకుపోతుందని ఆత్మ నిర్భర్ పేరుతో వికసిత భారత్ లక్ష్యంగా మేడ్ ఇండియా మేక్ ఇండియా స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా యువతలో మేధావులలో ఉన్న సృజనాత్మక శక్తిని శక్తిని వెలికి తీసి స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందింపజేసి భారత దేశ కీర్తి ప్రతిష్టలను పెంచి



ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అగ్రరాజ్యాల సరసన నిలబెట్టే ప్రయత్నంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను నాలుగవ స్థానంలో నిలిపాడని అన్నారు.నరేంద్ర దౌత్య విధానం వల్ల ప్రపంచంలోని ఏదేశ పర్యటనకు వెళ్లిన నరేంద్రమోడీని పెద్దన్నలా చూస్తూ పాదాభి వందనం చేస్తున్నారని.రానున్న రోజుల్లో భారత దేశాన్ని విశ్వ గురువు స్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నిస్వార్థంతో ఎప్పుడూ ప్రజాసేవలో ముందుంటారని రక్తదానం చేసిన కార్యకర్తలను అభినంది బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ ధర్మపురి పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు కస్తూరి సత్యం మంచే రాజేష్ అన్ని మండలాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

